# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 401 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.02.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సీ ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## పాశ మైలారం ఘటనలో 42 కు చేరను మృతుల సంఖ్య మృతుల సంఖ్య పెరిగే అవకాశం



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 01

అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ శిధిలాలు తొలగిస్తున్న అధికారులు. శిథిలాల కింద మరో 20 మంది. రెస్క్యూ ఆపరేషన్ లో ఎన్ డి ఆర్ ఎఫ్ ,ఎస్ డి ఆర్ ఎఫ్, హైడ్రా, ఫైర్ సిబ్బంది.. మరో రెండు మృతదేహాలు గుర్తింపుఆరు మృతదేహాలను మాత్రమే గుర్తించిన అధికారులు.. గుర్తుపట్టలేని స్థితిలో మరికొన్ని మృతదేహాలు మృతదేహాలకు డిఎన్ఏ పరీక్షలు నిర్వహించనున్న అధికారులు.. వారిలో ఎక్కువగా తమిళనాడు, బీహార్, జార?ండ్ కు చెందిన వారే చికిత్స పొందుతున్న 33 మంది క్షతగాత్రులు

## రూ.కోటి పరిహారం ఇచ్చేలా చర్యలు రేవంత్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 1

పాశమైలారం ప్రమాదం తెలుగు రాష్ట్రాల్లోనే అత్యంత దురదృష్టకరమైన ఘటన అని సీఎం రేవంత్ అన్నారు. ఈ ఘటనలో ఇప్పటివరకు 36 మంది మరణించారని, వారిలో బిహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఏపీ, తెలంగాణ వాసులు ఉన్నారని ప్రాథమిక సమాచారం ఉందన్నారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ఇచ్చేలా పరిశ్రమల యజమానులతో మాట్లాడాలని మంత్రులను ఆదేశించారు. తీవ్రగాయాలైనవారికి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడినవారికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు.


## రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు!




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 1

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్ర రావు బాధ్యతలు స్వీకరించారు. కొత్త అధ్యక్షుడికి రాష్ట్ర బాధ్యతలను కిషన్ రెడ్డి అప్పగించారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారి,కేంద్రమంత్రి శోభా కారండ్లజే దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఏకగ్రీవ ఎన్నిక అనంతరం శోభా ఆశీర్వచనం తీసుకున్నారు రామచంద్రరావు.

## హెూంమంత్రి అనిత భోజనంలో బొద్దింక ?



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 1

హెూంమంత్రి అనిత భోజనంలో బొద్దింక వచ్చినట్టు తెలుస్తోంది. బీసీ బాలికల హాస్టల్లో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తుండగా హెూంమంత్రి అనిత ప్లేటులో బొద్దింక కనిపించింది. తనకు పెట్టిన భోజనంలోనే బొద్దింక వస్తే ఇక పిల్లల పరిస్థితి ఏంటని ఆమె ఆగ్రహించారు. అధికారులకు భయం లేకుండా పోయిందని అనిత మండిపడ్డారు.

## డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.డి ఇంతియాజ్ సేవలు ప్రశంసనీయం బొల్లారం మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 1

బొల్లారం మున్సిపాలిటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్'గా గతంలో సేవలందించి ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఎం.డి ఇంతియాజ్ అహ్మద్ వీడ్కోలు సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు చంద్రారెడ్డి మాట్లాడుతూ... బొల్లారం మున్సిపాలిటీ అభివృద్ధిలో ఎండి ఇంతియాజ్ అహ్మద్ అందించిన సేవలను కొనియాడారు. విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ , మున్సిపల్ నాయకులు చక్రపాణి మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంగన్‌వాడీలు దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచేలా తీర్చిదిద్దాలని ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 1

అంగన్‌వాడీలకు వచ్చే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు అయిదేళ్ల వరకు వారికి పూర్వ ప్రాథమిక విద్యను అందించి నేరుగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లేలా చూడాలని సూచించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారిత శాఖలపై మంత్రులు ధనసరి అనసూయ సీతక్క పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీలకు నూతన భవనాలు నిర్మించే విషయంలో అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలి. పిల్లల అవసరాలకు తగినట్లు కంటైనర్లతో డిజైన్ చేయించే అంశాన్ని అధ్యయనం చేయాలి. సోలార్ ప్లేట్లు, బ్యాటరీ బ్యాకప్‌తో కంటైనర్ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తే తక్కువ వ్యయం, ఎక్కువ సౌకర్యం ఉంటుంది. ఈ అంశంపై ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉన్న కంటైనర్ కేంద్రాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లోని ప్రతి పిల్లవానికి పౌష్టికాహారం అందించాలి. ఇందుకు ఎన్జీవోల సేవలు వినియోగించుకోవాలి. బాలామృతం ప్లస్‌ను పెద్ద మొత్తంలో ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలి. కర్ణాటకలో జొన్న రొట్టెలను వినియోగిస్తున్నందున పౌష్టికాహార నిపుణులతో చర్చించి వాటిని మహిళా సంఘాలతో పిల్లలకు అందించే అంశంపైనా దృష్టి సారించాలి. అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం అందజేత, అంగన్‌వాడీల పర్యవేక్షణ, నిర్వహణపై వంద రోజుల కార్యాచరణ రూపొందించి అమలు చేయాలి. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం విషయంలో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు కలిసే పని చేయాలి. అనాథ పిల్లలకు పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం కల్పిస్తున్నట్టే, ఏటీసీల్లోనూ వాళ్లకు ప్రవేశాలు కల్పించాలి. మన పిల్లలను సింగపూర్‌లోని నైపుణ్య శిక్షణ కేంద్రాలకు పంపే ఒప్పందం చేసుకున్నాం. అక్కడకు పంపే వారిలో అనాథ పిల్లలకు చోటు కల్పించాలి. ఔటర్ రింగు రోడ్డు పరిధిలోని బస్తీలు, వలస కార్మికులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని పిల్లల కోసం మొబైల్



అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. నిర్దేశిత సమయంలో అక్కడి పిల్లలకు ఆయా వాహనాల ద్వారా పౌష్టికాహారం అందేలా చూడాలి. విశ్రాంత ఉద్యోగులు, ఐటీ ఉద్యోగులు ఆయా పిల్లలకు బోధన చేసేందుకు ఆసక్తి చూపితే అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి. తెలంగాణ ఫుడ్స్, విజయా డెయిరీ ఉత్పత్తులను అంగన్‌వాడీలకు అందేలా చూడాలి" అని చెప్పారు. నిర్లక్ష్యానికి గురవుతున్న తల్లిదండ్రులను లేదా కుటుంబ సభ్యులు పట్టించుకోలేని స్థితిలో ఉన్న వృద్ధులకు ప్రభుత్వం అండగా నిలవాల్సి ఉందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఉద్యోగులైతే వారి వేతనాల నుంచి నేరుగా వారి తల్లిదండ్రులకు ఖాతాలకు 10-15 శాతం జమ అయ్యే అంశాన్ని పరిశీలించాలని, ఈ అంశంలో సమగ్రమైన నివేదిక సమర్పించాలని అధికారులకు సీఎం సూచించారు. ట్రాన్స్‌జెండర్లకు ప్రస్తుతం ట్రాఫిక్ విభాగంలో అవకాశం కల్పించామని, వారి సేవలను రవాణా, దేవాదాయ శాఖ, వైద్యారోగ్య శాఖలతో పాటు ఐటీ, ఇతర కంపెనీల సేవల్లో వినియోగించుకునేలా చూడాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌లో చిన్నారులు, మహిళలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై విధివిధానాలు రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా దివ్యాంగుల మధ్య వివాహాలు, వివిధ పథకాల్లో దివ్యాంగులకు ప్రోత్సాహకాలు కల్పించే విషయంపై అధ్యయం చేసి వచ్చే మంత్రిమండలి సమావేశం నాటికి నివేదిక సమర్పించాలని సీఎం గారు ఆదేశించారు.

## వానాకాలం పంటలకు బీమా లేనట్లే

### టెండర్లు పిలవని ప్రభుత్వం. ఆర్థిక సమస్యలే కారణం! ప్రకృతి విపత్తుల్లో తక్షణ సాయం.ఎకరానికి రూ.10 వేలు

హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 1

రాష్ట్రంలో వానాకాలం పంటల సాగు మొదలై నెల రోజులు గడిచిపోయాయి. అయినా పంటల బీమా పథకానికి ప్రభుత్వం టెండర్లు పిలవలేదు. అంటే ఈసారికి పంటల బీమా ఉండదని తేటతెల్లమైంది. ఈ సీజన్‌కు పంటల బీమా పథకాన్ని అమలు చేయడంలేదు. గత బడ్జెట్‌లో రూ.1,300 కోట్ల కేటాయింపులు చేసినప్పటికీ ఇప్పుడున్న ఆర్థిక సమస్యల నేపథ్యంలో ఇంత భారీ మొత్తాన్ని పంటల బీమాకు కేటాయించే పరిస్థితి లేదనే నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ఒకవేళ ప్రకృతి విపత్తులు సంభవిస్తే ఎప్పటికప్పుడు పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణ సాయం కింద పరిహారం పంపిణీ చేయాలని సర్కారు భావిస్తోంది. రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. ఇందులో వానాకాలంలో 1.30 కోట్లకుపైగా ఎకరాల్లో రైతులు పంటలు సాగుచేస్తున్నారు. పంటలు చేతికొచ్చే దశలో అకాల వర్షాలు, వడగండ్లతో తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో పంటలకు బీమా చేయడం అనివార్యంగా మారింది. అయితే బీఆర్ఎస్ హయాంలో 2019-20 వరకే రాష్ట్రంలో పంటల బీమా పథకం అమలైంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన నుంచి కూడా అప్పట్లోనే బయటకు వచ్చింది. 2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించింది. పీఎం-ఎఫ్‌బీవైలో చేరడంతోపాటు మెరుగైన పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కసరత్తు కూడా చేసింది. అయితే, పంటల సాగుకు ముందే బీమాకు టెండర్లు పిలవాల్సి ఉంటుంది. కానీ, మే, జూన్ నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రక్రియే చేపట్టలేదు. అంటే ఈ సీజన్‌కు పథకం అమలు చేయడం లేదన్నమాట.

ఆర్థిక భారం అవుతుందనే.

పంటల బీమా పథకాన్ని అమలు చేయాలంటే కనీసం రూ.1000 కోట్లకు పైగా కావాలి. 2019-20లోనే ప్రీమియం ఖర్చు రూ.881 కోట్లు అయ్యింది. ఇప్పుడింకా పెరుగుతుంది. 2024-25లో రూ.1,300 కోట్లు, 2025-26 బడ్జెట్‌లో రూ.1,300 కోట్ల చొప్పున పంటల బీమాకు బడ్జెట్ కేటాయింపులు చేశారు. కానీ, ఇంత భారీ మొత్తంలో నిధులు



సర్దుబాటు చేయడం ప్రస్తుత పరిస్థితుల్లో సా?ధ్యం కాదనే చర్చ జరిగినట్లు తెలిసింది. రెండు పంటలకు కలిపితే ఏడాదికి రూ.2,600 కోట్లు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. ఇంత భారీ బడ్జెట్ ఇప్పుడు సా?ధ్యం కాదని, అందుకే పంటల బీమా పథకం పునరుద్ధరణకు ముందడగు వేయలేదని తెలిసింది. మరోవైపు పంటల బీమా పథకం అమలు చేస్తే.. రైతుల కంటే బీమా కంపెనీలకే ఎక్కువ లాభం కలుగుతున్నదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. దీంతో గత ప్రభుత్వ హయాంలో బీమా కంపెనీలకు చెల్లించిన ప్రీమియం, రైతులకు అందిన నష్టపరిహారం లెక్కలు కూడా తీసినట్లు సమాచారం. 2019-20లో బీమా కంపెనీలకు రూ.881 కోట్ల ప్రీమియం చెల్లించగా.. రైతులకు రూ.509 కోట్ల నష్టపరిహారం వచ్చింది. ప్రీమియం, క్లెయిమ్‌కు మధ్య తేడా 372 కోట్లు ఉంది. ఈ క్రమంలో ఎప్పటికప్పుడు నష్టపరిహారం ఇవ్వడమే మేలన్న ఆలోచనకు రాష్ట్ర ప్రభుత్వం వచ్చినట్లు తెలుస్తోంది.

ఎకరానికి రూ.10 వేలు

గడిచిన రెండు, మూడు సీజన్లలో పంటలు నష్టపోయినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయించింది. ఎకరానికి రూ.10 వేల చొప్పున రైతులకు నష్టపరిహారం పంపిణీ చేసింది. 2024-25, 2025-26 సంవత్సరాల్లో ఐదు సార్లు అకాల వర్షాలు రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేల చొప్పున రూ.140 కోట్లు పంపిణీ చేసింది.ప్రస్తుతానికి ఇదే పద్ధతిని కొనసాగించాలని, రాబోయే రోజుల్లో పంటల బీమా పథకం పునరుద్ధరణపై ఆలోచన చేద్దామని సర్కారు నిర్ణయించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

## సిగాచి మృత్యుఘోష

హైదరాబాద్ బ్యూరో :నివాస్ న్యూస్ ప్రతినిధి సిగాచి కంపెనీలో భీతావహ పరిస్థితి నెలకొంది. శిథిలాల తొలగింపుతో శరీరభాగాలు తెగిపడిన శవాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రమాదంలో 36 మంది మృతి చెందినట్టు అధికారులు మంగళవారం వెల్లడించారు. గుర్తుపట్టలేనంతగా కాలిన మృతదేహాలకు డిఎన్ఏ పరీక్ష నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. గాయపడిన 34 మందిలో ఐదుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగి రెండు రోజులు గడుస్తున్నా శిథిలాలను పూర్తి స్థాయిలో తొలగించకపోవడంతో మరో 15 మంది ఆచూకీ మంగళవారం రాత్రి వరకు తెలియలేదు. ప్రమాద తీవ్రతను బట్టి చూస్తే వారు సైతం మరణించే ఉంటారని భావిస్తున్నారు. తమ వారి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీళ్లతో ఎదురుచూస్తున్నారు ప్రమాదం జరిగిన సిగాచీ కంపెనీలో జరుగుతున్న సహాయక చర్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మంత్రులతో కలిసి పర్యవేక్షించారు

# మాదారం లో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేతల సమీక్ష సమావేశం

## -జూలై 4న ఎల్బీ స్టేడియంలో జరగబోయే సభను విజయవంతం చేయాలి : "కాట"





**పటాన్‌చెరు: జులై 1 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

జూలై 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే హాజరుకానున్న నేపథ్యంలో, సభను విజయవంతం చేయడం లక్ష్యంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఈరోజు నియోజకవర్గ ముఖ్య నాయకులతో మాదారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే సభ రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలవబోతుందని, పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

## -ఎస్ ఎస్ కె పాట్కర్ (ఖత్రి) సమాజ్ -షాపూర్ నగర్ ఆధ్వర్యంలో



**కుత్బుల్లాపూర్: జులై 1 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

షాపూర్ నగర్ లోని క్షత్రియ సమాజ్ ఆధ్వర్యములో అధ్యక్షులు దగుడు ప్రశాంత్ అధ్యక్షతన క్షత్రియ విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు నల్ల జయ్ శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కూన రఘు గౌడ్, చింతల్ డివిజన్ ఇంచార్జ్ సాయి కిరణ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమములో నాయకులు మాట్లాడుతూ విద్యార్థులను చదువులో ప్రోత్సహించడానికి నోటు పుస్తకాల పంపిణి చేపట్టడం గొప్ప విషయమని నిర్వాహకులకు అభినందించారు. సమాజ్ అధ్యక్షులు దగుడు ప్రశాంత్ మాట్లాడుతూ నోటు పుస్తకాల పంపిణీ కొరకు తనతో పాటు ఇంకా కొందరు స్పాన్సర్ చేసారని సాయికిరణ్, రాకేష్, మధు, సతీష్, నర్సింగ్, కిషన్, బి. మోహన్ మొదలగు వారికి ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 115 మంది విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమములో షాపూర్ నగర్ ఎస్ ఎస్ కె పాట్కర్ (ఖత్రి) సమాజ్ కమిటీ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు మొదలగువారు పాల్గొన్నారు.


# నేడు తూర్పుగోదావరి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 1**

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేయనున్న సీఎం తాళ్లపూడి మలకపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం. లబ్ధిదారుల ఇంటివద్దే పింఛన్లు పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు పింఛన్ల పంపిణీ తర్వాత పీ-4 సభలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు గ్రామసభలో మార్గదర్శులు, లబ్ధిదారుల కుటుంబాలతో సీఎం ముఖాముఖి.

# వావిలాల గ్రామంలో ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవానికి హాజరైన "కాట"





**పటాన్‌చెరు: జులై 1 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని వావిలాల గ్రామంలో ఈరోజు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవాన్ని గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కాటా శ్రీనివాస్ గౌడ్ , ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. మన సంప్రదాయాలు, ఆచారాలు మన సమాజానికి ఐక్యతను, శాంతిని ప్రసాదిస్తాయి, అని అన్నారు.

# జవహర్ నగర్ ప్రజా సమస్యలపై బీజేపీ మహాధర్నా


## ఈటల రాజేందర్ నేతృత్వంలో బాధితుల నుండి వినతిపత్రాల స్వీకరణ



**మేడ్చల్ మల్కాజిగిరి జులై, 01 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ పరిధిలో నెలకొన్న అనేక ప్రజా సమస్యలపై బీజేపీ పోరుబాట పట్టింది. ఈ నేపథ్యంలో ఎంపీ ఈటల రాజేందర్ మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రం రెడ్డి జవహర్ నగర్ బీజేపీ ఇన్‌చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ధర్నా సందర్భంగా జవహర్ నగర్ ప్రాంత ప్రజలు అనేక సమస్యలు ఈటల రాజేందర్ కి వినిపించారు. నీటి కష్టాలు రోడ్ల సమస్యలు డ్రెయినేజీ సమస్యలు, అనుమతుల కొరత వంటి పలు అంశాలపై బాధితులు స్వయంగా వచ్చి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రతి వినతిపత్రాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తాం. అయినా సమస్యలు పరిష్కారమవకపోతే, అధికారులకూ అధికార పార్టీకి ప్రజల సమక్షంలో బహిరంగంగా హెచ్చరిస్తున్నాం. ఇది కేవలం ప్రారంభం మాత్రమే ప్రజల హక్కుల కోసం బీజేపీ పోరాటాన్ని కొనసాగిస్తుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

# గురుకుల బాలికల హాస్టల్లో ఉరివేసుకొని విద్యార్థిని ఆత్మహత్య



**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ జులై 1**

హనుమకొండ జిల్లా పరకాల మండలం నర్సక్కపల్లి లోని ప్రభుత్వ గురుకుల బాలికల హాస్టల్లో, బాత్ రూములో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఏకు శ్రావణి(15) అనే 10వ తరగతి విద్యార్థిని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 1**

తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వైద్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవాలు డాక్టర్లు అని కొనియాడారు. కరోనా కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని గుర్తు చేశారు. ప్రజారోగ్యం కోసం తమ కృషి మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాకేష్,

డాక్టర్ ఉమాదీపిక, డాక్టర్ జోష్ణ, మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సుభాష్, మహేష్ చారీ, తుకారాం, పెంటయ్య, గౌతమ్, కృష్ణ, షైబాజ్, ముంతాజ్ బేగం, మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జనసేన పార్టీ డాక్టర్ మణికంఠ గౌడ్ కు డాక్టర్స్ డే సందర్భంగా తెలంగాణ జనసేన పార్టీ ఆఫీస్ నుండి శుభాకాంక్షలు

నివాస్. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. మీరు ఒక వైద్యుడిగా అందిస్తున్న సేవలు అమూల్యమైనవే కాదు, ఆధ్యాత్మికమైనవు కూడా. ప్రాణాలను కాపాడే మహత్తర బాధ్యతను ఎంతో నిబద్ధతతో నిర్వర్తిస్తూ, ప్రజల ఆరోగ్యం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే మీ నిస్వార్థతకు మా వందనాలు. ఒక వైద్యుడిగా మాత్రమే కాకుండా, ఒక నాయకుడిగా, సేవాసత్తా కలిగిన కార్యకర్తగా మీరు నిరంతరం ప్రజలతో మమేకమై సేవ చేయడాన్ని గమనించి, ఎంతో గర్వంగా భావిస్తున్నాం.

మీ మక్తల్ నియోజకవర్గంలో, మీరు వైద్య సేవలతో పాటు, మన ప్రియతమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలను, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళుతూ, జనసేన పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తీరు నిజంగా ప్రతి యువతకు ప్రేరణ. మీరు పార్టీని నడిపించే తీరు, మక్తల్ లో పార్టీకి ఏర్పడుతున్న విశ్వాసం చూస్తే, మీరు భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో ఒక కీలకమైన నాయకుడిగా ఎదగబోతున్నారు అనే నమ్మకం నాకు బలంగా ఉంది.

ఈ తరుణంలో నేను గట్టిగా నమ్మే విషయం ఒక్కటుంది

నేటి యువతే రేపటి తరానికి నాయకులు

మీలాంటి యువ నాయకులు ప్రభుత్వ వ్యవస్థను సమర్థంగా నడిపించగలరు. పరిస్థితులను సాహసోపేతంగా ఎదుర్కొని ప్రజలకు అనుకూల నిర్ణయాలు తీసుకునే శక్తి యువతకే ఉంది. అందుకే, మీరు పార్టీ పరంగా మరింత ఉన్నత స్థాయిలో, ముఖ్యమైన పదవిలో ఉండాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



మక్తల్ నియోజకవర్గం రోజురోజుకీ అభివృద్ధి చెందుతుంది అది మీ వైద్య వృత్తిలో, పార్టీ దిశగా, రెండింట్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. మీరు చేస్తున్న కృషికి ఫలితాలు రావడం చూస్తే, మరింత విశ్వాసంతో ముందుకు సాగాలనే నమ్మకం కలుగుతుంది.

ఈ డాక్టర్ డే సందర్భంగా

మీ శ్రమకు అభినందనలతో పాటు,

మీ ఎదుగుదలకు శుభాకాంక్షలతో పాటు,

మీ రాజకీయ జీవితంలో ఉన్నత స్థానం అందుకోవాలని తెలంగాణ జనసేన పార్టీ కార్యవర్గం మరియు అక్షయ్ రెడ్డి గారు ఆకాంక్షిస్తున్నారు

# హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ ను తనిఖీ చేసినా మంత్రి వాకిటి శ్రీహరి చైర్మన్ శివసేన రెడ్డి

నివాస్ న్యూస్ ప్రతినిధి. హైదరాబాద్ లోని హకింపేట్ స్పోర్ట్స్ స్కూల్ ను తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్ క్రీడలు యువజన మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా వారు పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సరిపడ వసతులు కల్పిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే డైట్ ను సందర్శించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం క్రీడా మైదానాన్ని పరిశీలించారు. విద్యార్థులు అభ్యసిస్తున్న విద్యను చూసి, విద్యార్థులకు, మరియు వారి తల్లిదండ్రులకు పలు విషయాలను సూచించారు. పాఠశాలలలో అక్కడక్కడ కొన్ని వసతులు సరిగ్గా లేకపోవడం



చూసిన వారు, సంబంధిత అధికారులతో జరిగిన రివ్యూ మీటింగ్ లో చర్చించి, కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం చేసిన కొన్ని చర్యల వల్ల పాఠశాలకు ఇలాంటి పరిస్థితి ఏర్పడింది అన్నారు. ఇకనైనా పాఠశాలలో మార్పులు జరిగి, విద్యార్థులకు సరైన డైట్ మరియు ప్రతిఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించాలని ఉన్నత అధికారులకు సూచించారు. విద్యార్థుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగిన సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , ఏం డి సోనిబాల మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# జంట హత్యల కేసులో మరో ట్విస్ట్

**నివాస్ న్యూస్ ప్రతినిధి** తెనాలి : ఇటీవల ఇద్దరు మహిళల హత్య కేసులో నిందితులు పోలీసులకు మరో ట్విస్ట్ ఇచ్చారు. ఇదే తరహాలో మరో మహిళను కూడా హత్య చేసినట్లు నిందితులు విచారణలో అంగీకరించారు. దీంతో ఆ మహిళ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు మంగళవారం తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, త్రీ టౌన్ సిఐ ఎస్.రమేష్‌బాబు ఆధ్వర్యంలో మృతురాలి సమాధిని తవ్వించారు. దీనిపై తాహశీల్ధార్, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం%% ఈ నెల 19న పరిమిరోడ్డులో నివసించే దాసరి రాజేశ్వరి (65), పిటా అంజమ్మ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ హత్య కేసులో పోలీసులు ఈనెల 23న నిందితులైన పెరవలి కుసుమకుమారి, ఇళ్ల గోపికష్ణ, షేక్ అబ్దుల్ కలాం (మైనర్)ను అరెస్టు చేశారు. నిందితులు ఇదే తరహాలో మారీసుపేటకు చెందిన మరో మహిళ చావలి సుభాషిణి (65)ని కూడా హతమార్చినట్టు విచారణలో చెప్పారు.



సుభాషిణికి ముగ్గురు కుమార్తెలున్నారు. వారు వివాహాలై వేరువేరు ప్రాంతాల్లో ఉంటున్నారు. సుభాషిణి ఇంటి ఎదురుగానే నిందితురాలు కుసుమ కుమారి నివాసం కూడా. మృతురాలితో కుసుమ కుమారి సన్నిహితంగా ఉండేది. ఏదైనా అవసరమైతే ఇంట్లో చిన్నపాటి పనులు కూడా చేసేది. మే 22, 23 తారీకులలో సుభాషిణి స్వల్ప అస్వస్థతకు గురవగా ఫోనులో సమాచారం తెలుసుకున్న కుమార్తె అల్లుడు ఆమెకు కావలసిన మందులు పంపించారు. 24న రాత్రి కూడా కుమార్తె, అల్లుడు సుభాషిణితో ఫోనులో సంప్రదించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. 25 ఉదయం తిరిగి సుభాషిణికి కుమార్తె ఫోన్ చేయగా స్పందన లేదు. వెంటనే సన్నిహితంగా ఉండే కుసుమ కుమారికే వారు ఫోన్ చేసి వెళ్లి చూడాల్సిందిగా పురమాయించారు. కొద్దిసేపటికి కుసుమ కుమారి తిరిగి ఫోన్ చేసి సుభాషిణి అచేతనంగా పడి ఉందని ఫోన్‌లోనే పెద్దగా ఏడ్చి, హైరానా చేసింది. వెంటనే కుమార్తెలు బంధువులు వచ్చి చూసి సుభాషిణి మతి చెందినట్లుగా నిర్ధారించుకొని మల్లెపాడు సమాధులలో అంత్యక్రియలు చేశారు. ఒంటిపై ఉన్న బంగారం కనిపించకపోవడంతో వెతుక్కునే పనిలో ఉన్నారే కానీ మృతిని అనుమానించలేదు.

## న్ఎఫ్‌హెచ్‌సీ ఫౌండేషన్ జాతీయ సలహాదారుగా భాను చందర్ నియామకం....




హైదరాబాద్ జులై, 01 నివాస్ న్యూస్ ప్రతినిధి:– నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ – ఎన్ఎఫ్‌హెచ్‌సీ ఫౌండేషన్ ఇండియా 2010 నుంచి దేశవ్యాప్తంగా సేవలు అందిస్తూ వస్తున్న ట్రస్ట్ గ రిజిస్టర్ చేయబడిన స్వచ్ఛంద సంస్థ. ఈ సంస్థ జాతీయ సలహాదారుగా నేషనల్ అడ్వైజర్( భాను చందర్ (బిఎస్ఐటీ సి.ఈ.ఓ, పారిశ్రామికవేత్త ఫౌండర్ మరియు సీఈవో బిఎస్ఐటి సాఫ్ట్వేర్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ రెండేళ్ల కాలపరిమితికి నియమించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు– సీనియర్ సైంటిస్ట్ మోహన్, టెలికామ్, ప్రభుత్వ సంస్థ, నిట్ వరంగల్ పూర్వ విద్యార్థి తెలియజేసారు. ఎన్ఎఫ్‌హెచ్‌సీ ఫౌండేషన్ ముఖ్య లక్ష్యాలు: నాణ్యమైన విద్య, ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి, మంచి ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ మొదలైన రంగాల్లో ప్రజలకు మేలు చేయడం. భాను చందర్ అనుభవం, దాతృత్వం మరియు సేవాపరమైన దృక్పథం మా ఫౌండేషన్ సేవ, విద్యా విజ్ఞాన్, మరియు స్థిరత్వ లక్ష్యాలను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు మాకు మరింత బలాన్ని ఇస్తాయని మేము నమ్ముతున్నాము. దేశ నిర్మాణ దిశగా మా ప్రయాణంలో ఆయన మార్గదర్శనం అమూల్యమైనదిగా భావిస్తున్నాము...

## డిఇఓ కు పలు సమస్యలపై వినతిపత్రం అందజేసిన భద్రాద్రి పిఆర్టియు జిల్లా శాఖ

**సమస్యలను పరిష్కరించండి: పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పూనం నరసయ్య, సి.ఎచ్.ప్రభాకర్ రావు.**



**నివాస్ న్యూస్ పాల్వంచ**

భద్రా జిల్లాలో విద్యా శాఖ పరంగా ఉన్న పలు సమస్యలను డీఈవో వెంకటేశ్వర చారి కి వినతిపత్ర రూపంలో అందజేసిన పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పూనం నరసయ్య, సి.ఎచ్.ప్రభాకర్ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జడ్పీ ఎస్ఎస్ మణుగూరు కో ఎడ్యుకేషన్ పాఠశాలలో ఆఫీస్ సూపర్నెట్ మరియు రికార్డు అసిస్టెంట్ పోస్టును ఇవ్వాలని, జిల్లాలో సైన్స్ అధికారి, పరీక్షలు విభాగం అధికారులను నియమించాలని, మెటల్ బిల్స్ సమస్యల్లో పరిష్కరించాలని, కుల గణన గౌరవ భృతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళావతి శ్రీరరాములు, లక్పతి మోహన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## వసతి గృహాన్ని అశ్రమా పాఠశాల గా మార్చాలి వరంగల్ డి టి డి వో సౌజన్య మేడంకి వినతిపత్రం

**వరంగల్ జూలై 1 నివాస్ న్యూస్ ప్రతినిధి:–**



వరంగల్ :నర్సంపేట పట్టణ కేంద్రంలోని వడ్డెర కాలనీలో ఉన్న ఎస్టి బాలుర వసతి గృహాన్ని ఆశ్రమ పాఠశాలగా మార్చాలని వరంగల్ డి టి డి ఓ సౌజన్య మేడం గారికి భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం (డి ఎస్ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో మెమొరండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్ నాయక్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఎస్టి బాయ్స్ వసతి గృహంలో ఉండే విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదువుకోడానికి వెళ్లాలంటే దాదాపుగా రెండు మూడు కిలోమీటర్లు ఖాళీ నడకతో వెళ్లాల్సిన పరిస్థితి ఉంది దానితో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులు తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక ప్రైవేటు పాఠశాలల ఒత్తిడి తట్టుకోలేక అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారు కావున ఈ గిరిజన విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని గిరిజన ఉన్నతాధికారులు ఆశ్రమ పాఠశాలగా నియమిస్తే పిల్లలు బయటకు పోకుండా అక్కడే ఉండి విద్యను అభ్యసించే పరిస్థితి ఉంటుంది కాబట్టి ఎస్టి వసతి గృహాన్ని తక్షణమే ఆశ్రమ పాఠశాలగా నియమించాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు భారత్ భాస్కర్ నాయక్ వంశీ మహేష్ తదితరులు పాల్గొన్నారు


## సిజిఎం ఫైనాన్స్ మరియు సి ఈ హెచ్ ఆర్ డి నీ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించడం జరిగింది.





హనుమకొండ జిల్లా జులై, 01 నివాస్ న్యూస్ ప్రతినిధి:– .ఈరోజు పి జి ఎన్ పి డి సి ఎల్ కార్పొరేట్ ఆఫీస్ యందు నూతనంగా వచ్చినటువంటి సీజీఎం ఫైనాన్స్ మరియు సి ఈ హెచ్ ఆర్ డి ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించడం జరిగింది.... ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, నంద రాథోడ్ , కంపెనీ గౌరవ అధ్యక్షులు వాలు నాయక్ , కంపెనీ అధ్యక్షులు హర్జీ నాయక్ , కంపెనీ సెక్రటరీ శ్రీరామ్ నాయక్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది..

## డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు




**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 1**

వైద్యుల అవిశ్రాంత సేవకు వందనం. ప్రాణాలు రక్షించేందుకు అంకితభావంతో వైద్యులు పనిచేస్తారు సీఎం చంద్రబాబు

## తెలంగాణలో ఏ సి బి దూకుడు

**ఆరునెలల్లో రూ.కోట్ల కొద్దీ అక్రమాస్తుల స్వాధీనం**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 1**

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ(ఏ సి బి) దూకుడు పెంచింది. 2025 జనవరి నుంచి జూన్ వరకు ఆరు నెలల్లో 126 అవినీతి కేసులను నమోదు చేసింది. ఈ కేసుల్లో 125 మంది ప్రభుత్వ ఉద్యోగులను అరెస్టు చేసి, జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఈ కాలంలో రూ.27.66 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. లంచాలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడుతూ 80 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో వివిధ శాఖల నుంచి రూ.24.57 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఒక్క జూన్ నెలలోనే రూ.3.43 లక్షలు సీజ్ చేశారు. మరోవైపు ఆర్‌టీఏ చెక్‌పోస్టులు, సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఆకస్మిక తనిఖీల్లో రూ.2.72 లక్షల అక్రమ నగదు స్వాధీనం చేశారు. 8 ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో రూ.13.50 లక్షలు స్వాధీనం చేసుకోగా, మరో రూ.5.22 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. ఇవే కాకుండా అదనంగా, 14 క్రిమినల్ మిస్‌కండక్ట్ కేసులు, 10 రెగ్యులర్ ఎంక్వైరీలు, 11 ఆకస్మిక తనిఖీలు, 3 డిస్ట్రిక్ట్ ఎంక్వైరీలు నమోదయ్యాయి. ఒక్క జూన్‌లోనే 31 కేసులు నమోదు కాగా అందులో 15 ట్రాప్ కేసులు, 2 ఆస్తుల కేసులు, 3 మిస్‌కండక్ట్ కేసులు నమోదయ్యాయి. గడిచిన ఆరు నెలల్లో 129 కేసులను ఫైనలైజ్ చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపగా, జూన్‌లో 11 కేసులు ఫైనలైజ్ అయ్యాయి. ఈ మేరకు ఏసీబీ వివరాలు విడుదల చేసింది.

## భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షునిగా నియామకమైన నారపు రాజు రామచందర్ రావు కి, హృదయపూర్వక శుభాకాంక్షలు.









**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 1**

ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ Dr అంజి రెడ్డి మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి మరియు జిల్లా రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు సమస్యలపై రాజీ లేనిపోరాటం రాంచందర్ రావు గారి ప్రస్థానం విద్యార్థి దశ నుండే సమస్యలపై పోరాటం చేసిన నాయకుడు ఉస్మానియా యూనివర్సిటీలో ఏబీవీపీ జెండా ఎగరేసిన విజేత నక్సలైట్లు బెదిరించిన, పోలీసులు లాఠీలు ఝుళిపించినా బెదరని ధైర్యం నాటి బీఆర్ఎస్ పాలన నుండి నేటీ కాంగ్రెస్ పాలనలో లోపాలపై ప్రశ్నించే మేధావి పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం కోసం నిత్యం పరితపించే తపస్వి మన రామచంద్రన్న.

## స్వల్పంగా తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర..!



**హైద్రా బాద్ నివాస్ న్యూస్ జూలై 1**

హెూటళ్లు, రెస్టారెంట్లు సహా వాణిజ్య అవసరాల కోసం వాడే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించిన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు 19 కేజీల LPG సిలిండర్ ధరను రూ.58.50 తగ్గించినట్లు వెల్లడి నేటి నుంచే అమలులోకి రానున్న తగ్గింపు ధర తద్వారా చిన్న వ్యాపారాలకు కొంతమేర ఉపశమనం కలిగే అవకాశం.

## టీడీపీకి కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తలు ఉన్నారు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 1**

వైసీపీ రాక్షసపాలనలో ధైర్యంగా పోరాడగలిగాం. కార్యాకర్తే అధినేత అనే మాటను శిరసావహిస్తాం 4 దశాబ్దాలుగా అల్లాభక్షు కుటుంబం పార్టీకి సేవలందిస్తుంది. స్థానికసంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులను నిలబెట్టారు వైసీపీ గూండాలు 3.50 ఎకరాల్లో జామాయిల్ తోటని నరికేశారు భూమిని నిషేధిత భూముల జాబితాలో చేర్చారు మంత్రి నారా లోకేష్

## సినీనటి పాకీజాకు డిప్యూటీ సీఎం పవన్ ఆర్థిక సాయం.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 1**

దీనస్థితిలో ఉన్నానని ఆదుకోవాలని ఇటీవల పాకీజా వీడియో పవన్ తరఫున పాకీజాకు రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని అందించిన శాసనమండలి ప్రభుత్వ విప్ హరిప్రసాద్.

## బి వి పట్టాభిరామ్ కన్నుమూత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 1**

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డివి పట్టాభిరామ్ 75 కన్నుమూశారు సోమవారం రాత్రి గుండు రావడంతో మృతి చెందారు ప్రముఖ ఇంద్రజలికుడు, మానసిక వైద్యుడిగా ఆయన ప్రసిద్ధి చెందారు

## 10న మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్‌ను ఈ నెల 10న నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కొన శశిధర్ ఆదేశాలు జారీ చేశారు. తొలుత ఈ సమావేశం ఈ నెల 5న నిర్వహించాలని నిర్ణయించారు. అనివార్య కారణాలతో ముందుగా ప్రకటించిన తేదీని వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో ఈ సమావేశాన్ని నిర్వహించాలన్నారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, ఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## “స్వార్థపు మానవుడు – మోసాల బతుకు నాటకం. !” – చుంచు కుమార్

**హైద్రా బాద్ నివాస్ న్యూస్ జూలై 1**

‘నేను’ అనే వ్యాధి మానవుని మిగిల్చిన మహారోగం!

ప్రతి మాట, ప్రతి ఆలోచన, ప్రతి కదలిక వెనక అతని మనసులో ఒక్కటే ప్రశ్న – “నాకు లాభమేమిటి?”

ఈ పాశవిక స్వార్థమే మనిషిని మృగంగా మార్చింది.

ఏదైనా పని చెయ్యాలంటే మనకూ లాభం వస్తేనే చేస్తారు. లాభం లేకపోతే చూసే మొహం ఉండదు.

ఉదాహరణల భాషలో చెప్పుకుంటే...

1. బంధుత్వం:
అన్నయ్య బాగుంటే అన్నయ్య, కాదు అంటే గుర్తే లేదు!
2. స్నేహం:
డబ్బున్నప్పుడే “దోస్త్” అంటాడు, లేదంటే
“ఎవడ్రా?” అంటాడు.
3. ప్రేమ:
పెట్టుకున్న ప్రేమ కూడా పర్సు ఖాళీ అయితే పోతుంది!
4. పెద్దల గౌరవం:
ఆస్తి ఉండే తాతకే చెక్కుడు బెల్లం– లేదంటే “ఇంకెంత బతుకుతాడు?” అంటారు.

మోసం – ఒక్కసారి చేస్తే, గుండె పగలదు...
తిరిగి నమ్మకమూ పుట్టదు
మోసం చేసినవాడు నవ్వుతాడు...
మోసపోయినవాడు మిగిలే జీవితమంతా
ఎవరినీ నమ్మలేడు
ఎవరితోనూ అనుభూతి పంచుకోలేడు
చివరికి ఒంటరి బతుకు కడుపుని కాక గుండెను
ఖాళీ చేస్తుంది.
మోసం వల్ల కలిగే బాధ – హృదయాలను
పగలగొట్టే హింస!

ఒక అమ్మాయి ప్రేమను నమ్మింది– చివరకు ఒక్క మెసేజ్‌కి కూడా అర్థం లేని నిశ్శబ్దం.ఒక రైతు పొలం ఇచ్చాడు బదులుగా నమ్మకం మీద బలాత్కారం జరిగింది.

ఒక విద్యార్థి ఆశతో చదువుకు వెళ్లాడు– మోసపు చీకటి తన వెలుతుర్ని మింగింది.

ఇవి వాస్తవాలు... ఇవి మన చుట్టూ జరిగే సంఘటనలు!

“నీ మొహం కూడా చూడలేను” అన్న వాడే, ఒకప్పుడు “నీకే తప్ప నాకెవ్వరం” అన్న వాడే!

నిజం కాదు నాటకం మాట్లాడే సమాజమిది.



అవసరానికి వాడుకునే బంధాలు...
తీరిన వెంటనే కనబడకుండా పారిపోయే నెజాలు...
నువ్వు బతికుంటే ప్రయోజనం లేదు, ఆస్తి
బతికుంటేనే పనికొస్తావ్ అనేది ఈ ప్రపంచపు నిజాయితీ!
దైవ తత్వం– మోసం లేని మనిషి విలువ
ఎవ్వరినీ మోసం చేయకుండా
నిజాయితీగా ఉండే కొద్ది మంది మానవులు ఉన్నారు.
వాళ్లు మాట ఇచ్చితే నిలబెట్టుకుంటారు.
వాళ్లకు తప్పే జరిగినా సారీ చెప్పగల సాహసం ఉంటుంది.

అలాంటి వాళ్లే – మనం ఎదుర్కొన్న జీవితంలో విశ్వాసానికి అర్థం చెప్పే జీవమయ రూపాలు!

శ్రీశ్రీ పదాల్లోని మర్మం – మోసం చేసే
వ్యక్తికి వేరు రూపం
“నువ్వు నవ్విన మొహం వెనుక పీడకల ఉంది
నువ్వు పూసిన మాట వెనక మచ్చల కత్తి ఉంది
నువ్వు ఇచ్చిన ప్రేమ వెనక పగ దాగుంది...”
ఈ లైన్లు మధురంగా కంటే
మనసును గాయం చేసే గడ్డిపూలవంటి సత్యాలు!
ఉపసంహారం: మోసం– గెలిచినట్టు అనిపించొచ్చు,
కానీ జీవితాంతం ఒంటరితనమే శిక్ష!
స్వార్థంతో బతకడం తాత్కాలిక విజయం
నిజాయితీగా నిలవడం – శాశ్వత గౌరవం
మోసం చేసినవాడికి లాభం ఉండొచ్చు

కానీ మోసపోయినవాడి కన్నీరు కాలం చెప్పే వేదన అవుతుంది.

“మోసం లేని బంధం లేదు” అనేవారు – మనిషి కాదు, నిష్ఠలేని నాటక నటుడు!

నమ్మకం అంటే ఒకసారి పగిలితే దాన్నీ గుండెల్లో పెట్టుకుని తిరిగే వేదన – అదీ మోసపోయిన మనిషి నిజం!”

# పత్రికకు గుర్తింపు.. ప్రజలే ధృవికరణ..!

## – చుంచు కుమార్– ప్రజా ధర్మ పార్టీ– రాష్ట్ర అధ్యక్షులు



**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జులై 1:**

PDF పేపర్లపై నమ్మకం పెరిగిన ప్రజలు RNI ఉన్న పేపర్లకు మించిన ప్రజాధార పొందిన పిడిఎఫ్ పేపర్లు ఎన్నో..!

ప్రత్యేక కథనం – నివాస్ న్యూస్ ఎ

"గజానికెండలో నీళ్లు పోస్తే, బైటిన బుడగలే... కానీ పేద ప్రజల కన్నీళ్లను తుడిచిన పత్రికలు మాత్రమే నిజంగా ప్రజల పక్కన నిలిచినవే..!"– చుంచు కుమార్

ఇది ఇప్పుడు పత్రికా ప్రపంచంలో జరుగుతున్న నిజ జీవిత వాస్తవం.

ప్రస్తుతం, పత్రికకు RNI గుర్తింపు ఉండాలన్న భావన చట్టపరంగా సరైనదే అయినా, ప్రజలకు న్యాయం చేసే పత్రికే నిజమైన ప్రామాణికం అనే కొత్త అభిప్రాయం దేశవ్యాప్తంగా వ్యాపిస్తోంది. ఈ అభిప్రాయం రుజువు అయ్యేలా చేస్తున్నాయి ఎ PDF పత్రికలు.

RNI పత్రికలు: ప్రమాణిక గుర్తింపు.. కానీ ప్రజలకు చేరువలోలేవా..?

భారత రాజ్యాంగ ప్రకారం, ప్రెస్ / రిజిస్ట్రేషన్ ఆఫ్ బుక్స్ చట్టం – 1867 ప్రకారం, ప్రతి పత్రిక RNI లో నమోదు కావాలి.

ఈ గుర్తింపు వల్ల పత్రికకు ప్రభుత్వం నుంచి ప్రకటనలు, విలేఖరుల గుర్తింపు, చట్ట పరిరక్షణ వంటి అధికారిక ప్రయోజనాలు లభిస్తాయి.

అయితే... ప్రజల దైనందిన జీవితాల్లో న్యాయం సాధించడంలో ఈ పత్రికలు ఎంత ప్రభావవంతంగా పనిచేస్తున్నాయన్నది ప్రశ్నార్థకం.

పిడిఎఫ్ పత్రికలు: గుర్తింపు లేకున్నా ప్రజల గుండెచప్పుడు!

సాధారణంగా RNI లేకుండా నడిచే PDF పత్రికలు ఎటువంటి చట్టబద్ధ గుర్తింపులు లేకపోయినా,

అత్యంత వేగంగా, ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను అధికారులకు చేరుస్తున్నాయి.

అంగన్వాడీ కార్మికుల బదిలీలు, విద్యార్థుల హాస్టల్ సమస్యలు, పేదలకు హక్కులపై దాడులు , అక్రమాలు అన్యాయాలు – ఇలా ఎన్నో సమస్యలపై గళం విప్పిన PDF పత్రికలు సోషల్ మీడియా ద్వారా విపరీత ప్రభావం చూపిస్తున్నాయి.

చుంచు కుమార్ వాక్యలు:



ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ మాట్లాడుతూ,

"పత్రికకు గుర్తింపు రావాలంటే ప్రజల గుండెచప్పుడు వినాలి. రిజిస్ట్రేషన్ ఒక లేఖ మాత్రమే. కానీ PDF పత్రికలు ప్రజల కన్నీళ్లను తుడుస్తున్నాయి. ఇది చరిత్ర.. ఇది సంచలనం," అని అన్నారు.

అయన స్పష్టంగా చెప్పారు:

"%ూణఖీ% పత్రికలు సామాన్యుల జీవితాల్లో వెలుగు కిరణాలు. వాస్తవానికి ఇవే నేటి ప్రజల యథార్థ పత్రికలు!"

ఉదాహరణలు:

సూర్య కిరణం న్యూస్ (RNIఉన్న పత్రిక):

ప్రభుత్వ ప్రకటనలు వస్తాయి. కానీ ఓ పేద మహిళకు న్యాయం కావాలంటే వార్త వెలుపలే.

సూర్య కిరణం వార్తలు (PDFపత్రిక):

RNI లేకపోయినా, తక్షణమే సమస్యను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించిన ఉదాహరణలు డజన్ల ఉన్నాయి.

ప్రజల తీర్పు:

ఈ రోజుల్లో ప్రజలు ప్రశ్నిస్తున్నారు:

"న్యాయం చేయని పత్రికకి గుర్తింపు ఎందుకు? %ూణఖీ% పేపర్ మా సమస్య పరిష్కరించిందంటే అదే మా పత్రిక!"

"గవర్నమెంట్ గెజిట్ కన్నా సామాన్య సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే పత్రికే గొప్ప!" – బాధిత ప్రజలు

| అంశం | RNI పత్రిక | PDF పత్రిక |
|---|---|---|
| గుర్తింపు | ప్రభుత్వ గుర్తింపు | ప్రజల గుర్తింపు |
| ప్రకటన ఆదాయం | అధికం | లేదు |
| స్పందన వేగం | నెమ్మది | తక్షణం |
| న్యాయం సాధన | పరిమితం | ప్రజల జీవితాల్లో ప్రభావం |
| ప్రామాణికం | చట్టబద్ధం | ప్రజా ధృవీకరణతో |

నిజాయితీగా రాసిన వార్తే ప్రమాణికం..!

ప్రభుత్వం గుర్తించే పత్రిక కన్నా,

ప్రజల గుండెచప్పుడు పట్టి వారి కన్నీళ్లను తుడిచే PDF పత్రికే ప్రజల అసలైన పత్రిక

# అక్షరం అస్త్రమైతే...!

## ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతుంది..!

## చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జులై 1:**

"మీ అక్షరమే అస్త్రమైతే... తెలంగాణ ప్రజల ఆవేశం ఉప్పెనలై విరుచుకుపడుతుంది!"

చుంచు కుమార్, ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

"మీడియా అనేది శక్తిమంతమైన అక్షరాయుధం. అది వ్యవస్థలను ప్రశ్నించాలి, ప్రజల శ్రేయస్సును కాపాడాలి. కానీ అదే అస్త్రం... వ్యక్తిగత దూషణకు, రాజకీయ కక్ష సాధింపులకు వేదిక అవుతుంటే ప్రజల మౌనం పోరాటంగా మారుతుంది" అని ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ ఘాటుగా హెచ్చరించారు.



అసత్య ప్రచారాలపై తీవ్ర స్పందన:

ఏపీ మీడియా వేదికలపై తెలంగాణ ప్రజాప్రతినిధులపై అసత్య కథనాలు, మహిళా నాయకులపై పక్షపాత దూషణలు... ఇవన్నీ ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని ఆయన పేర్కొన్నారు. ఆయన మాటల్లో ఓ ఉద్యమ స్వరాన్ని వినగలుగుతున్నాం:

"తెలంగాణ తలవంచదు – తిప్పికొడుతుంది!"

"గౌరవాన్ని మట్టి మట్టిన చేసేవారికి చరిత్రే బుద్ధి చెబుతుంది!"

చుంచు కుమార్ కీలక వ్యాఖ్యలు – చైతన్యానికి నినాదాలు:

"తెలంగాణ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని వ్యాపారాల కోసం బురద జల్లే జర్నలిజం అది విలువల్ని వదిలేసిన వ్యాపార రాజకీయమే."

"ఇక్కడ బతుకుబండిని నడిపేందుకు గౌరవం కావాలి. అదే లేకపోతే... సమ్మక్క, సారక్కల ఆవేశం ఎలా సంచలనం సృష్టిస్తుందో చరిత్రే చెబుతుంది."

"పత్రికా స్వేచ్ఛ అంటే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత, వ్యక్తిగత దూషణలకు ముసుగు కాదు."

"మహిళా జర్నలిస్టుల పేరుతో రక్షణగా ముసుగు ధరించి అసత్యాన్ని వ్యాపకం చేస్తే... అది చీకటి వ్యూహమే."

చరిత్ర బోధ:

చుంచు కుమార్ చరిత్రను ఉదహరిస్తూ చెప్పారు:

"చాకలి ఐలమ్మ, కొమురం భీం, మందకృష్ణ మాదిగ వంటి నాయకులు తెలంగాణలో తలవంచలేదు – అలానే ప్రజలు కూడా తలవంచే ప్రసక్తే లేదు." ఇది ప్రస్తుత ఈ తరానికి ఒక చైతన్య శంఖారావం. ప్రజల గౌరవాన్ని దెబ్బతీయాలంటే... వారు పౌరులు కాదు, పోరాట యోధులుగా మారతారు.

వేమన పదాలతో విలువల రక్షణ:

"నీతిగల మాటలే నీరాజనమ్ము
అసత్య మాటలకే సత్యం పలుకను!"

ఈ పదాలు ఇప్పుడు విలువల దిశగా అగ్ని రేఖలుగా మారాలని ప్రజాధర్మ పార్టీ పిలుపునిస్తోంది.

ప్రజాధర్మ పార్టీ స్పష్టమైన వైఖరి:

మీడియా అనేది బాధ్యతాయుతమైన అస్త్రం – వ్యాపార ప్రయోజనాలకు తుపాకీ కాదు.

వ్యక్తిగత దూషణలకు మద్దతుగా వ్యవహరించే ఏ వేదికైనా ప్రజల చేతి బలాన్ని గమనించాలి.

తెలంగాణ గౌరవాన్ని తాకిన ప్రతీ కుట్ర... ఒక ప్రజా ఉద్యమాన్ని మేల్కొలుస్తుంది.

ప్రజాధర్మ పార్టీకి అధికారం కోసం పోటీ కాదు – ప్రజల ఆశయాల కోసం పోరాటం.

ఉద్యమ స్వరంగా మారిన హెచ్చరిక:

"మీడియా వక్రమార్గాన్ని ఎంచుకుంటే ప్రజల పోరాటం మేల్కొంటుంది!"

"వైపు చూస్తే మంటలు కాదు విరుగుతుంది ప్రజల ఆవేశపు ఉప్పెన!"

ప్రజల గుండెచప్పుడు తక్కువ చేసి చూడరాదు:

"తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి చూసిన ప్రతీ శక్తి చరిత్రలో మట్టికరిపోయింది!"

"ఇది కొత్త తెలంగాణ కాదు ఇది తలవంచని తెలంగాణ!"

:1. "తెలంగాణ గౌరవాన్ని తాకితే సమ్మక్క సారక్కల ఉప్పెన వీస్తుంది!"

2. "మీడియా వక్రబుద్ధికి మౌనంగా తెలంగాణ ఉండదు!"

3. "పత్రికా స్వేచ్ఛ పేరుతో దుష్ప్రచారం? ప్రజలే సత్యానికి కవచం!"

4. "జర్నలిజం పేరు చెప్పి రాజకీయ నాటకం ఆడితే ఉద్యమమే సమాధానం!"

5. "తెలంగాణ ఆవేశం – అబద్ధాలను తుడిచిపెట్టే అక్షర అస్త్రం!"

ఈ కథనం ఎందుకు విశిష్టం?

ఈ కథనం పాఠకులకు గుర్తు చేస్తోంది

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే, ఆత్మాభిమానం అగ్నిలా విరుచుకుపడుతుంది.

మీడియా అనేది ఒక ఆయుధం అయితే,

తెలంగాణ ప్రజల చైతన్యం – ఒక ఉద్యమ విశ్వరూపం!

ఇది ప్రజల నినాదం కాదు –ఈ గడ్డపై పుట్టిన ప్రతి తల్లి గుండె చప్పుడు!

చుంచు కుమార్. రాష్ట్ర అధ్యక్షులు. ప్రజా ధర్మ పార్టీ. సెల్: 8897086608.

# ములుగు ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం




**ములుగు నివాస్ న్యూస్ జూలై 1**

వరదేవతల వారసురాలు, కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క చొరవతో ములుగు నియోజకవర్గంలోని పలు ఆలయాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. 1.42 కోట్లు ములుగు ఆలయాలకు కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. జగ్గన్నపేట మల్లికార్జున స్వామి ఆలయానికి 30 లక్షలు, మల్లంపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి 20 లక్షలు, ములుగు నాగేశ్వర స్వామి ఆలయానికి 20 లక్షలు, రామాలయానికి 10 లక్షలు, బుస్సాపూర్ జానకి రామాలయానికి 12 లక్షలు, గుంజేడు ముసలమ్మ ఆలయానికి 50 లక్షలు, మంజూరయ్యాయి

# పెరుగుతున్న గోదావరి

పోలవరం, కుక్కునూరు రూరల్ : గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతుండడంతో జలవనరుల శాఖాధికారులు మంగళవారం పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే నుండి 49,477 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఐదు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో, ఎగువ రాష్ట్రాల్లో కురుస్తోన్న వర్షాలకు గోదావరి ఉప నదులు, కొండవాగులు ఉప్పొంగి గోదావరిలో కలుస్తుండడంతో నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. అదనంగా వస్తోన్న జలాలను ప్రాజెక్టు స్పిల్‌వేలో 48 గేట్లు, స్లూయిజ్ గేట్ల నుండి దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు స్పిల్‌వే ఎగువన 26.450 మీటర్లు, దిగువన 17.150 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యామ్‌కు ఎగువన 26.550 మీటర్లు, దిగువ కాపర్ డ్యామ్‌కు దిగువన 14.250 మీటర్లు, ఎగువ, దిగువ కాపర్ డ్యాముల మధ్య 15,420 మీటర్లు నీటిమట్టం నమోదైంది. పోలవరం ప్రాజెక్టు దిగువన గోదావరి నీటిమట్టం 4.27 మీటర్లు నమోదైనట్లు సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు. మూడు రోజులుగా ఏజెన్సీ ప్రాంతంలో కురుస్తోన్న భారీ వర్షాలకు గోదావరికి వరద నీరు క్రమంగా పెరుగుతోంది.

# నెలలో టీచర్ పోస్టులు భర్తీ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కొవ్వూరు, తాళ్లపూడి (తూర్పుగోదావరి జిల్లా) : నెలలోగా ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేయడంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంటోందన్నారు. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం మలకపల్లిలో 'పేదల సేవ' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చర్మకారుడు సానమాంద్ర పోసిబాబు ఇంటికెళ్లి పింఛను అందజేశారు. పోసిబాబు కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మరో లబ్ధిదారు గెడ్డం కృష్ణదుర్గ ఇంటికెళ్లి వితంతు పింఛను అందజేశారు. అనంతరం ప్రజావేదిక సభలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు సరిగా వచ్చేవి కావని, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు వచ్చేవి కావన్నారు. తమ ప్రభుత్వంలో ఒకటో తేదీనే పింఛన్లు, జీతాలు ఇస్తున్నామని తెలిపారు. ఏ రాష్ట్రంలోనూ ఇంతపెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. పింఛన్ల కోసం నెలకు రూ.2,750 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. వైసిపి నేతలు మెగా డిఎస్‌సికి అడ్డంకులు సృష్టించారని, వాటన్నింటినీ అధిగమించి డిఎస్‌సి నిర్వహించామన్నారు. మిత్రుడు పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ప్రజల కోసం రాజకీయ నేరస్తులపై పోరాటం చేస్తున్నామన్నారు.

ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు

సమైక్యాంధ్రలో, నవ్యాంధ్రలో ముఖ్యమంత్రిగా తన ఆధ్వర్యంలో గోదావరి పుష్కరాలు నిర్వహించానని తెలిపారు. ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలను మళ్లీ నిర్వహిస్తామని ప్రకటించారు. 204 అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా రూ.10 వేల కోట్లను తల్లుల ఖాతాలో వేశా మన్నారు. 1, 11వ తరగతి విద్యార్థులకు అడ్మిషన్లు అవ్వగానే తల్లికి వందనం నిధులు వేస్తామని తెలిపారు. కేంద్రం అన్నదాత సుఖీభవ కింద డబ్బు వేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా జమ చేస్తుం దన్నారు. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. రూ.9.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందం చేసుకు న్నామని, వీటి ద్వారా 8.50 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని, ఇప్పటికే రూ.5 లక్షల కోట్ల పనులు ప్రారంభమయ్యాయని, 4.50 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. డిసెంబర్‌కు డయాఫ్రం వాల్ పూర్తి చేస్తామని తెలిపారు.

పి4తో పేదరిక నిర్మూలన

పేదరికంలేని సమాజ సాధన లక్ష్యంగా పి4కు శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. ఆర్థికంగా ఉన్నతిలో ఉన్న పది శాతం మంది కింది స్థాయిలో ఉన్న 20 శాతం మందిని ఆదుకోవాలన్నారు. బిల్ గేట్స్ సంపాదనలో 99 శాతం తిరిగి సమాజానికి ఇచ్చేస్తున్నారని, వేదాంత కంపెనీ కూడా 75 శాతం సమాజానికి ఇచ్చేస్తోందని, అదే తరహాలో దాతలు ముందుకు రావాలని కోరారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను కనీసం లక్షమంది మార్గదర్శులు దత్తత తీసుకునే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సత్తెనపల్లి : పేదలకు ఉచిత వైద్యం అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ప్రజాశక్తి దినపత్రిక, పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మందుల విభాగాన్ని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజరు ఘనోరే ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు ప్రజాశక్తి గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి చుక్క శంకర్రావు అధ్యక్షత వహించారు. తొలుత డాక్టర్ బిసి రారు, పుచ్చపల్లి సుందరయ్య, కొరటాల సత్యనారాయణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజాశక్తి ప్రచురించిన డాక్టర్స్ డే ప్రత్యేక అనుబంధాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆవిష్కరించి మాట్లాడారు. వైద్యం చాలా ఖరీదైనదిగా మారిన ప్రస్తుత పరిస్థితులలో ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోలేని నిరుపేదలు అనేకమంది ఉన్నారని, అటువంటి వారికి ప్రజాశక్తి ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. జెసి సూరజ్ ధనుంజరు మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య సేవలు అందించడం కంటే డాక్టర్స్ డే వేడుక మరొకటి ఉండదని అన్నారు. భవిష్యత్తులో ప్రజాశక్తి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏవైనా నిర్వహించ తలపెడితే తాను ప్రభుత్వపరంగా తగిన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ పొట్టి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన పుచ్చలపల్లి సుందరయ్య పేరుతో నిర్మించిన ఈ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆయన ఆశయాలకు అనుగుణంగా పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఉచిత న్యాయ సేవా కేంద్రం.ఉచిత మజ్జిగ చలివేంద్రం, కరోన కాలంలో ఉచిత ఐసోలేషన్ సెంటర్ వంటివి దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజాశక్తి మేనేజర్ జి.శివరామకృష్ణ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి, ప్రజాశక్తి వైద్యరంగ ప్రత్యేక సంచిక ఆవిష్కరణకు హాజరైన వారికి, వైద్యులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వైద్యులను ఘనంగా సత్కరించారు. శిబిరంలో దూళ్ళిపాళ్ళ ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, గుంటూరు రమేష్ ఆసుపత్రి, సత్తెనపల్లి సాయికృష్ణ ఆసుపత్రి వారు, శ్రీవిద్య ఆసుపత్రి, యర్రాస్ దంత వైద్యశాల, డాక్టర్ ఎస్ రఘునాథ్ దంత వైద్యం నిపుణులు నరసరావుపేట వైద్యులు, సిబ్బంది వైద్య పరీక్షలు చేసి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆర్‌డిఓ ఆర్డీవో రమాకాంత్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, పముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య, టిడిపి నాయకులు దరువురి నాగేశ్వరరావు, చౌటా శ్రీనివాసరావు, కోమటినేని శ్రీనివాసరావు, బత్తుల ఆదినారాయణ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు గుంటూరు విజయకుమార్ పాల్గొన్నారు. ప్రజాశక్తి దినపత్రిక, పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం సిబ్బంది నీరుకొండ కృష్ణ, సాగర్, ఆంజనేయులు, నాగేశ్వరరావు బుజ్జిబాబు, ఉమశ్రీ, రాజ్ కుమార్, మహేష్, హరిపోతు రాజు, మల్లేశ్వరి, రజిని, స్పందన, జగన్నాథరావు పాల్గొన్నారు. వైద్యుల వృత్తిని కొనియాడుతూ ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ సరికొండ రమాదేవి రాసిన కవితను సభలో చదివారు

# వైద్యులు దేవుళ్ళతో సమానం.





క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి జూలై 1 వైద్యో నారాయణ హరి ... అంటే వైద్యులు దేవుళ్ళతో సమానమని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్రోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు శిఖా శాంసన్ అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ఆయన పల్నాడు జిల్లా క్రోసూరు మండల క్రోసూరు వైద్య అధికారి మహమ్మద్ షాద్ ను దుశ్శాలవతో , బొకే తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందితో కలిసి వైద్యులకు జాతీయ వైద్య దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ అంజమ్మ, సూపర్వైజర్ శివుడు, ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్, ఫార్మసిస్ట్ ఫాతిమా , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రజిని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ల సేవలు మరువ లేనివి

## ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి వినుకొండ గవర్నమెంట్ హాస్పిటల్ మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి ని సత్కరిస్తున్న మాచర్ల బుజ్జి



వినుకొండనివాస్ న్యూస్ ప్రతినిధి డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులని సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా వినుకొండ గవర్నమెంట్ హాస్పిటల్ నందు డాక్టర్ శ్రీనివాస రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిత్తశుద్ధితో, అంకితభావంతో పవిత్రమైన వైద్యవృత్తిని ఎంపిక చేసుకొని వైద్యులు ఎనలేని సేవలు అందిస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు రోగులకు సేవలు అందించడం అభినంద నీయమని అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా వారిని సత్కరించడం జరిగిందని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ వైద్యమిత్రాల రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి మాట్లాడుతూనేడు జాతీయ వైద్యుల దినోత్సవం అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారు వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహా శక్తిగా ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులకు ఎంతో రుణపడి ఉన్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హాస్పటల్ వైద్యులు డాక్టర్ సుధా స్రవంతి డాక్టర్ సుధాకర్ డాక్టర్ వెంకటేష్ డాక్టర్ హేమీమా డాక్టర్ శిరీష హెడ్ నర్స్ మరియు ల్యాబ్ టెక్నికేషన్లో హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చట్టాలపై ప్రతి విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలి

## మాదక ద్రవ్య రహిత సింగరాయకొండ కి సహకరించాలి ఎస్సై బి మహేంద్ర పిలుపు





సింగరాయకొండ,నివాస్ న్యూస్ ప్రతినిధి జూలై 1, నేటి సమాజంలో నిత్యం చోటు చేసుకుంటున్న సంఘటనలు, నేరాల పట్ల విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర పిలుపు ఇచ్చారు. మంగళవారం సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేంద్ర అవగాహన కల్పిస్తూ సమాజం లో చోటు చేసుకుంటున్న సంఘటనలు మహిళలలు, విద్యార్థినుల పై జరుగుతున్న లైంగిక దాడులు అఘాయిత్యాలు అత్యాచారాల పట్ల అవగాహన కలిగి ఉండాలని వాటిని ఎదుర్కొనేందుకు ఎవరికివారు సిద్ధంగా ఉండాలని పిలుపు ఇచ్చారు. ప్రత్యేకంగా నిత్యం జరుగుచున్న సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలని అప్రమత్తంగా ఉండి అలాంటి అసాంఘిక శక్తుల ఆట కట్టించేందుకు చర్యలు చేపట్టాలని మహేంద్ర విద్యార్థినులకు హితవు చెప్పారు. విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరూ సామాజిక రుగ్మతగా ఉన్న మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా భారతీయ న్యాయ సంహిత ఇతర చట్టాల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీ కార్యక్రమం

కొడవలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి జూలై1 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకుకొడవలూరు మండలం కొడవలూరు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బండి కిరణ్ కుమార్ మరియు సచివాలయం సిబ్బంది కలిసి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది ప్రతి నెలపింఛన్లు తీసుకో లేక పోతున్నారు అందుకే ప్రభుత్వం మరోకీలక నిర్ణయంతీసుకుంది ఇకపై మూడు నెలలకు ఒకసారిపింఛన్ తీసుకునిఎసలు బాటు దానితో లబ్ధిదారులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# ప్రభుత్వ డాక్టర్ ను సన్మానించిన ఓవెల్ స్కూల్ యాజమాన్యం- ప్రిన్సిపాల్ - సునీల్.



కొడవలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి జూలై 1 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం డాక్టర్స్ డే ను పురస్కరించుకొని, యల్లాయపాలెం పి హెచ్ సి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు పనిచేయుచున్న డాక్టర్. కామేష్ ను ఓవెల్ స్కూల్ యాజమాన్యం కొడవలూరు మండలంలోని ఓవెల్ -18, స్కూల్ ప్రిన్సిపాల్, విద్యార్థులు కలసి, యల్లాయపాలెం డాక్టర్, ఓవెల్ స్కూల్ కు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని వారికి పూల మొక్కను అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సత్కారంలో భాగంగా ప్రిన్సిపల్ సునీల్ మాట్లాడుతూ, యల్లాయపాలెం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు పనిచేయుచున్న డాక్టర్, ఓవెల్ స్కూలు లోని విద్యార్థులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఎదురైన త్వరితగతిన చర్యలు తీసుకుంటారని, ఇటువంటి వైద్యులు ఎంతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని, ఇటువంటి వైద్యులు అరుదుగా దొరుకుతారని, పిల్లలతో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా వైద్యులు కామేష్ మాట్లాడుతూ, నా బాధ్యతలు నేను నెరవేరుస్తున్నానని, పిల్లలు స్కూల్ యాజమాన్యం వచ్చి సన్మానించడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 'ముత్యమల్లే' మెరిసిన జాన్వీ జాన్వీ



ఈ కొత్త రూపంతో మతులు చెడగొడుతోంది. చూడటానికి కొంచెం సింపుల్ గా ఉన్నా కానీ, ముత్యాలు బీడ్స్ తో ఈ పొడవాటి లెహంగాను సర్వాంగ సుందరంగా డిజైనర్ మలిచారు. వేకువ ఝామును మంచు పూలు మిలమిల మెరిసాయి. కానీ ఈ దృశ్యంలో జాన్వీ కపూర్ మంచి ముత్యమల్లే మెరుస్తోంది. మెరుపు లాంటి జాన్వీ కుర్రకారు గుండెల్లో భడభాగ్నిని రాజేస్తోంది. ఈ సుందరమైన దృశ్యం కేన్స్ 2025 ఉత్సవాల్లో కనిపించింది. మొట్టమొదటి సారి జాన్వీ కపూర్ కేన్స్ లో ఆరంగేట్రం చేసింది. కేన్స్ లో తాను నటించిన 'హోమ్ బౌండ్' స్క్రీనింగ్ లో ఈ అద్భుతమైన లుక్ తో కనిపించింది. జాన్వీ ఈ కొత్త రూపంతో మతులు చెడగొడుతోంది. చూడటానికి కొంచెం సింపుల్ గా ఉన్నా కానీ, ముత్యాలు బీడ్స్ తో ఈ పొడవాటి లెహంగాను సర్వాంగ సుందరంగా డిజైనర్ మలిచారు. ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ తరుణ్ తహిలియాని దీనిని డిజైన్ చేసారు. ఈ లుక్ లో గ్రేస్ ఉంది. గ్లామర్ ని సాంప్రదాయ బద్ధంగా ఎలివేట్ చేసే నైపుణ్యం కనిపించింది. ధడక్ తో ఆరంగేట్రం చేసిన జాన్వీ సహనటుడు ఇషాన్ ఖట్టర్ కూడా కేన్స్ 2025లో సందడి చేస్తుండడం విశేషం. అతడు విశాల్ జెత్వా కూడా జాన్వీతో పాటు కేన్స్ లో సందడి చేస్తూ కనిపించారు. ఈ ముగ్గురూ కేన్స్ 2025 లో 'హోమ్ బౌండ్' ప్రపంచ ప్రీమియర్ కోసం ఆత్రుతగా కనిపించారు. ఈ ఉత్సవాల్లో జాన్వీ కపూర్ గురూజీ, ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ కూడా ఉన్నారు. కరణ్ ధర్మ ప్రొడక్షన్స్ భాగస్వామి అయిన బిలియనీర్ అదర్ పూనవాలా భార్య నటాషా కూడా ఈ ఉత్సవాలలో సందడి చేసారు. జాన్వీతో సోదరి ఖుషీ కపూర్, ఆమె ప్రియుడు శిఖర్ పహారియా కూడా బృందంలో చేరారు. వారి స్నేహితుడు ఓర్హాన్ అవత్రమణి అలియాస్ ఓర్రీ కూడా సందడి చేయడం హాట్ టాపిగ్గా మారింది. నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన హోమ్ బౌండ్ ప్రచారానికి మిత్రలు అంతా ఏకమవ్వడం విశేషం.

# తెలుగు దర్శకుడిపై నటి కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు



తాజాగా నటి సయామీ కౌర్ తన కెరీర్ ఆరంభంలో జరిగిన వేధింపుల ఘటనను గుర్తు చేసుకున్నారు. మీటూ ఉద్యమ పర్యవసానంలో చాలా మంది నటీమణులు మేల్ కోస్టార్స్ పై ఆరోపిస్తూ తెరపైకొచ్చారు. కొందరిపై కోర్టుల పరిధిలో విచారణలు జరిగాయి. ఏళ్ల తరబడి గ్యాప్ వచ్చాక ఆరోపించడం వల్ల ప్రయోజనం శూన్యం అని నిరూపణ అయింది. ఈ కేసుల్లో పోలీసులు సాక్ష్యాధారాలను సమర్పించడంలో విఫలమవుతున్నారు. ఇప్పటికీ కొన్నేళ్ల క్రితం జరిగిన ఘటనలను ప్రస్థావిస్తూ నటీమణులు కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు చేయడం హాట్ టాపిగ్గా మారుతోంది. తాజాగా నటి సయామీ కౌర్ తన కెరీర్ ఆరంభంలో జరిగిన వేధింపుల ఘటనను గుర్తు చేసుకున్నారు. పాపులర్ బాలీవుడ్ వెబ్ సైట్ తో మాట్లాడుతూ సయామీ సంచలన వ్యాఖ్యలు చేసారు. తనకు 19 -20 ఏళ్ల వయసు ఉన్నప్పుడు అవకాశాల కోసం ప్రయత్నించగా, ఆ సమయంలో ఒక మహిళా ఏజెంట్ తనను రాజీ పడాల్సిందిగా దర్శకుడు కోరినట్టు తెలిపింది. అవకాశం కావాలంటే రాజీ పడాలని ఆమె సూచించింది. ఒక మహిళ ఇంకో మహిళతో ఈ మాట చెప్పడం ఆశ్చర్యపరిచిందని సయామీ ఇంటర్వ్యూలో వెల్లడించింది. మేడమ్ మీరు ఏం చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదని అన్నాను. నేను పదే పదే దానిని రిపీట్ చేస్తూనే ఉన్నాను.. ఆపై చివరికి ఆమె ఇలా అంది. చూడండి.. మీరు అర్థం చేసుకోవాలి అని చెప్పింది. కానీ నేను ఆ మార్గంలో వెళ్లలేను. నా జీవితంలో నాకు కొన్ని పరిమితులు ఉన్నాయి. ఒక మహిళ ఇలా అనడం బాధించింది అని కూడా సయామీ ఇంటర్వ్యూలో అన్నారు. అయితే సయామీ ఖేర్ ఆ మహిళా కాస్టింగ్ ఏజెంట్ ఎవరో చెప్పలేదు. తనను కమిట్ మెంట్ అడిగిన దర్శకుడు ఎవరో కూడా వెల్లడించలేదు. ఆమె నన్ను రాజీ పడమని చెప్పిందని మాత్రమే అన్నారు. సయామీ తెలుగు చిత్రం రేయ్ (2015)తో తెలుగులో నటనా రంగ ప్రవేశం చేసింది. మిర్జ్యా (2016)తో హిందీలో అరంగేట్రం చేసింది. మౌళి (2018), చోక్డ్ (2020), వైల్డ్ డాగ్ (2021), ఘూమర్ (2023) చిత్రాలలో నటించింది. ఆమె స్పెషల్ (2020), ఫాదు (2022) అనే వెబ్ సిరీస్‌లలో కూడా నటించింది. బాలీవుడ్ బబుల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సయామి ఖేర్ లైంగిక వేధింపుల ఆరోపణలు చేసారు. తెలుగు దర్శకుడు కమిట్మెంట్ అడిగాడని గుర్తు చేసుకున్నారు.

# అల్లు అర్జున్ అతిథిగా ఆ సంబరాలు..!



అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా విడుదల తర్వాత కొన్ని వారాల పాటు విదేశాల్లో విశ్రాంతి తీసుకున్నారు. టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ స్టార్‌డం పుష్ప 2తో ఒక్కసారిగా పెరిగి పోయింది. పాన్ ఇండియా రేంజ్‌లో స్టార్ హీరోల జాబితాలో చోటు దక్కించుకున్న అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో సినిమాను చేస్తున్నాడు. అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న బన్నీ-అట్లీ కాంబో మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి వీఎఫ్ఎక్స్ కంపెనీ ఈ సినిమా కోసం వర్క్ చేయబోతుంది. అంతే కాకుండా హాలీవుడ్ సినిమాలకు వర్క్ చేసిన సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం వర్క్ చేయబోతున్నట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి వీరి కాంబో మూవీ తెలుగు, తమిళ ప్రేక్షకుల్లోనే కాకుండా పాన్ ఇండియా ప్రేక్షకులకు ఆసక్తిని రేకెత్తిస్తోంది. అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా విడుదల తర్వాత కొన్ని వారాల పాటు విదేశాల్లో విశ్రాంతి తీసుకున్నారు. అదే సమయంలో అట్లీ సినిమా కోసం ఫిజికల్‌గా రెడీ అయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోనే ప్రముఖ ట్రైనర్ సమక్షంలో రెడీ అవుతున్న అల్లు అర్జున్ జులై నెలలో చిన్న బ్రేక్ తీసుకోబోతున్నట్లు సమాచారం అందుతోంది. యూఎస్‌లోని తెలుగు వారి కోసం ప్రత్యేక ఈవెంట్‌లో పాల్గొనేందుకు గాను అల్లు అర్జున్ వెళ్లనున్నారని సమాచారం అందుతోంది. జులైలో జరగబోతున్న 8వ అమెరికా తెలుగు సంబరాల్లో అల్లు అర్జున్ పాల్గొనేందుకు ఓకే చెప్పారు. ఇప్పటికే అల్లు అర్జున్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో నిర్వాహకులు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

నివాస్ సినిమా న్యూస్

# ఇస్మార్ట్ నిధి చీరలో అందాల విందు



సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. మొదటి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఈ అమ్మడి కెరీర్ ముందుకు సాగడం కష్టమే అని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఈ అమ్మడికి ఇస్మార్ట్ సక్సెస్ దక్కడంతో కెరీర్ లో దూసుకు పోతుంది.రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమా లో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. ఆ సినిమా సూపర్ హిట్ అయిన వెంటనే పవన్ కళ్యాణ్ కు జోడీగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా లో నటించే అవకాశం దక్కించుకుంది.సినిమాల్లో ఏ స్థాయిలోఅందాలను ఈ అమ్మడు ఆరబోస్తూ ఉంటుందో సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉంటుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి కలర్ ఇంకా బాడీ లాంగ్వేజ్ ఉన్న నిధి అగర్వాల్ ఏ ఫొటోలు షేర్ చేసినా కూడా జనాలు వావ్ అనాల్సిందే.